# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 7

శుక్రవారం, జూన్ 9, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## టీఎస్ పీజీఈసెట్‌లో 93.95% అర్హత

**హైదరాబాద్ సిటీ, జూన్ 8:** రాష్ట్రంలో ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకై నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీజీఈసెట్) ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఈ పరీక్షలకు 14,882 మంది అభ్యర్థులు హాజరు కాగా 13,981 (93.95) మంది అర్హత సాధించారు. జేఎన్‌టీయూలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి ఈ ఫలితాలను ప్రకటించారు. బీటెక్, బీఫార్మసీ ఫైనలియర్ ఫలితాలు వెల్లడైన వెంటనే కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. ఈ ప్రక్రియను గతంలో మాదిరిగానే ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఉత్తీర్ణులైన వారికి సరిపడా సీట్లు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులకు లింబాద్రి సూచించారు. కాగా, ఈ ఏడాది ఎంసెట్, పీజీఈసెట్ బాధ్యతలు చేపట్టిన జేఎన్‌టీయూ, పరీక్షలను సజావుగా నిర్వహించిందని ఆయన తెలిపారు. తక్కువ సమయంలోనే ఫలితాలను సిద్ధం చేసిన అధికారులను అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధి శూన్యం

### మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి, జూన్ 8, (వాయిస్ టుడే):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో పద్మశాలి, ఆరెకటిక సంఘం నూతన భవనానికి రాష్ట్ర అధికార శాఖ మంత్రి హరీష్ రావు గురువారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బి బి పాటిల్, ఎం ఎల్ ఏ మాణిక్ రావు, తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్. డిసిఎంఎస్ ఛైర్మన్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ గతంలో జహీర్ బాద్ లో టాంకర్ లతో తాగు నీరు ఇచ్చేవారు...కానీ సీఎం కేసిఆర్ ఆలోచన తో ఇంటి ఇంటి నల్లా పెట్టి తాగు నీరు ఇస్తున్నం. ప్రభుత్వ ఆసుత్రుల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించి మెరుగైన వైద్యం అందిస్తున్నాం. జహీర్ బాద్ లో 50 పడకల ఎం సి హెచ్ హాస్పిటల్ నిర్మాణం చేస్తున్నాం. 16 నుండి గర్భిణీ లకు ఆరోగ్యంగా, బలంగా ఉండటం కోసం కేసిఆర్ న్యూట్రీషన్ల కిట్ పంపిణీ చేస్తాం. 6 లక్షల మందికి ఏడాదికి రెండు సార్లు కేసిఆర్ న్యూట్రీషన్ల కిట్ ఇవ్వబోతున్నం. జహీర్ బాద్ లో త్వరలోనే 700 డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు. సొంత జాగ ఉన్నవారికి ఇండ్ల నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు మీ ఖాతా లో వేయబోతున్నము. కర్ణాటక లో మూడు రోజులకు ఒకసారి తాగు నీరు ఇస్తారు. కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటక లో 600 పించన్ ఇస్తున్నారు. రెండు వేల పింఛన్లు యెందుకు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏం లేదు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధి శూన్యం. కర్ణాటక లో 24 గంటల కరెంట్ యెందుకు ఇవ్వడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల మీద ప్రేమతో అన్ని రకాల అభివృద్ధి ,సంక్షేమ పథకాలను తీసుకువచ్చామని అన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ రూ.200 పెన్షన్.. 3 గంటల కరెంటు : కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 8, (వాయిస్ టుడే):** కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ రూ.200 పెన్షన్, 3 గంటల కరెంటు వస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. జడ్చర్లలో డబుల్ బెడ్రూం ఇండ్లకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 'కాంగ్రెస్ హయాంలో పెన్షన్ కూడా సరిగా లేదు. చారానకోడికి బారాన మసాలా అన్నట్లుగా ఇచ్చినోళ్లు ఇంద్రుడు చంద్రుడు అని డబ్బా కొట్టుకుంటూ పెద్ద పెద్ద బిల్డప్‌లు. జడ్చర్ల నియోజక వర్గంలోనే 32,477 మందికి నెలకు రూ.2వేలు, రూ.3 వేల చొప్పున ఆసరా పెన్షన్లు ఇచ్చి.. పెద్ద మనుషుల ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నది తెలంగాణ ప్రభుత్వం కాదా? కాంగ్రెస్ హయాంలో సంవత్సరానికి రూ.800 కోట్లు పెన్షన్లకు ఖర్చు చేస్తే.. తెలంగాణ ప్రభుత్వంలో 46లక్షల మందికి సంవత్సరానికి రూ.12వేలకోట్లు ఖర్చు చేస్తున్నాం. మేము చెప్పేదైతే కాంగ్రెస్ నాయకులు లెక్కల తో వస్తే లక్ష్మారెడ్డి చర్చలకు సిద్ధంగా ఉన్నారు' అని స్పష్టం చేశారు.

**మీరు చేసిన ఉద్ధారకమేంది.. మేం చెడగొట్టిందేంది..**

'ఏ రంగంలో చర్చకు వస్తరో రండి. మీరు చేసి ఉద్ధారకమేంది. మేం చెడగొట్టిందేది. మేము అన్నీ బాగుచేశాం. కానీ ఇవాళ నోటికి వచ్చిక బూతులు మాట్లాడుతున్నరు. జడ్చర్లలో కాంగ్రెస్ అభివృద్ధి కనిపిస్తలేరు. దశాబ్దాలు మీరు పీకి పందిరేస్తే.. మేం వచ్చి చెడగొట్టినం. జడ్చర్లను గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా చేసేందుకు త్వరలోనే ఆదేశాలిస్తాం. ఎమ్మెల్యే కోరిక మేరకు రూ.30కోట్ల నిధులు త్వరలోనే విడుదల చేస్తాం. సీఎం కేసీఆర్ రాక ముందు చెరువు, సాగునీరును ఎవరూ పట్టించుకోలేదు. రైతాంగం కరెంటు రాక ఆకాశం వైపు చూసుకుంటే ఉండే పరిస్థితుల్లో.. అప్పులపాలై సచ్చిపోయినా ఎవరూ పట్టించుకోలే. కేసీఆర్ వచ్చాక ముఖ్యమంత్రి, ఏ ప్రధానమంత్రి చేయని ఆలోచన చేశారు. వానాకాలం నాట్లు వేసే టైమ్ వచ్చిందంటే ఇవాళ మీ ఫోన్లు టింగు టింగుమని మోగుతలేవా? రైతుబంధు మీ ఖాతాల్లో పడుతలేదా? ఎకరం పొలం ఉంటే రూ.10వేలు వస్తున్న మాట వాస్తవం కాదా? ఒక్క జడ్చర్ల నియోజకవర్గంలోనే రైతుబంధు కింద 88,591 మంది రైతులకు ఇప్పటికీ రూ.900కోట్లకుపైగా ఖాతాల్లో జమ చేశాం' అని తెలిపారు.

**ఎవరైనా కాంగ్రెసోళ్లు అరపైసా ఇచ్చారా?**

'రైతులను నేను అడుగున్నా ఎవరైనా కాంగ్రెసోళ్లు అరపైసా ఇచ్చారా? పంట పెట్టుబడి కింద అరపైస పంట సాయం చేసిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఉన్నారా ఈ దేశంలో. మరి వాళ్లు అధికారంలో ఉన్న నాడు

- మిగతా 2వ పేజీలో

## రండి వంటకాలు రుచి చూడండి..!

### నగర వాసులకు మంత్రి తలసాని పిలుపు



**హైదరాబాద్, జూన 8 (వాయిస్ టుడే):** తెలంగాణ మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్టాల్స్‌ను పరిశీలించి రొయ్యల ఫ్రై, బిర్యానీ, పకోడి, పులుసు తదితర వంటకాలను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎంతో రుచికరమైన వంటకాలతో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించి వంటకాలను రుచి చూసి.. ఆదరించాలని కోరారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో మత్స్య రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్లో ప్రతి సంవత్సరం ఉచితంగా చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రొయ్య పిల్లలను ఉచితంగా విడుదల చేస్తున్నామని చెప్పారు. మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాదిమంది కుటుంబాలలో వెలుగులు తేవాలనేది సీఎం కేసీఆర్ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా మత్స్య కారులు ఆర్థిక స్వావలంబన సాధించేలా తెలంగాణ ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందిస్తుందన్నారు. మృగశిర కార్తె సందర్భంగా మహిళా మత్స్యకారులు చేపలు, రొయ్యలతో చేసే వివిధ రకాల వంటకాలను ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆలోచనతో సీఎం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో సుమారు 800 స్టాల్స్‌ను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. వీటిని రానున్న రోజుల్లో 2వేల వరకు పెంచనున్నట్లు వివరించారు. ఇప్పటికే మత్స్య శాఖ ఆధ్వర్యంలో సుమారు 600 మంది మహిళా మత్స్యకారులకు వివిధ రకాల వంటకాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా నూతనంగా నిర్మించనున్న చేపల మార్కెట్‌లో మహిళలకే అధిక స్టాల్స్ కేటాయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో ని వివిధ సొసైటీలలో నూతనంగా 18 సంవత్సరాలు నిండిన అర్హులైన లక్ష మంది మత్స్యకారులకు సభ్యత్వాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన మత్స్యకార యువతకు వంటకాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మత్స్య శాఖ అధికారులు మురళి, సుధాకర్, చరితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేతలు ఎన్నికల హడావిడిలో.. ప్రజానీకం సమస్యల సుడిలో...

**ఎన్నికల వ్యూహాల్లో గడిపేస్తున్న నేతలు**

**సమస్యలతో బేజారవుతున్న ప్రజలు**

**అధికారులు కూడా అలసత్వ ధోరణి**

**పరిష్కారం లభించక సామాన్యుల అగచాట్లు**



**హైదరాబాద్:** రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎన్నికల మూడ్ కనిపిస్తోంది. గల్లీ స్థాయి నుంచి రాజధాని వరకు ఏ ఒక్క నేతను పలకరించినా.. వచ్చే ఎన్నికలు, ఫలితాలపైనే చర్చలు. తమ భవిష్యత్తు ప్రణాళికలపై సమాలోచనలు. వీటితోనే సమయం సరిపోతుంది. ఇదే సమయంలో సామాన్య ప్రజల సమస్యలను పట్టించుకునే దిక్కులేక వారు అల్లాడిపోతున్నారు. పాలకపక్ష నేతలు, మంత్రులే పరిపాలనను దాదాపుగా గాలికొదిలేసి.. ఎన్నికల వ్యూహాల్లో మునిగి తేలుతుండడంతో.. అధికారుల్లోనూ అలసత్వం కనిపిస్తోంది. దీంతో సామాన్య ప్రజల సమస్యలు పరిష్కారం అవ్వక వారు నానా అవస్థలు పడుతున్నారు.

**ధరల భారం.. తనిఖీలు శూన్యం:**

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో.. మొదటిది ధరల భారం అనేది సుస్పష్టం. అకాల వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు వంటి కారణాలతో.. పప్పు, ఉప్పులు, కాయగూరలు, పాలు ఇలా ఒకటేంటి అన్నిటి ధరలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఈ భారాన్ని తట్టుకోలేక ప్రజలు తమ దైనందిన జీవనంలో.. చివరకు తినే తిండి విషయంలోనూ రాజీ పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే ధరల నియంత్రణపై దృష్టి పెట్టాల్సిన అధికారుల జాడ మాత్రం కనిపించడం లేదు. పర్యవసానంగా వ్యాపారులు దీన్ని తమకు అనుకూలంగా మలచుకుని.. డిమాండ్ ఉన్న సరుకులను బ్లాక్ చేస్తూ.. ధరలను అమాంతం పెంచేస్తున్నారు.

**ప్రభుత్వ సేవల్లో అవాంతరాలు:**

ఇక.. సామాన్యులకు ఎదురవుతున్న ఇతర సమస్యల్లో.. ప్రభుత్వ సేవల్లో లోపాలను కచ్చితంగా ప్రస్తావించాల్సి వస్తోంది. ఇప్పుడు అన్ని సంక్షేమ పథ కాలకు ఎంతో కీలకంగా నిలు స్తున్న ఆధార్ కార్డ్ సేవలు

- మిగతా 2వ పేజీలో

## కవిత తరఫున పిళ్లై బినామీ లావాదేవీలు

**ఆమె కోసం ఆస్తుల కొనుగోలుకు 5 కోట్లు క్రియేటివ్ సంస్థకు బదిలీ చేసిన పిళ్లై**




**న్యూఢిల్లీ, జూన 8 (వాయిస్ టుడే):** ఢిల్లీ మద్యం విధానం కుంభకోణానికి సంబంధించి మద్యం వ్యాపారం ద్వారా ఆర్జించిన లాభాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోసం ఆస్తులు కొనుగోలు చేయడానికి క్రియేటివ్ డెవలపర్స్ సంస్థకు అరుణ్ పిళ్లై రూ.5 కోట్లు బదిలీ చేశారనడానికి సరిపడా ఆధారాలున్నాయని రౌజ్ అవెన్యూలోని సీబీఐ ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. "నిధులు బదిలీ జరిగిన తీరు, ఆస్తుల క్రయవిక్రయాలు, క్రియేటివ్ డెవలపర్స్ వాంగ్మూలాలు అన్ని కూడా కవిత ఆదేశాలనుసారమే జరిగినట్లు ప్రాథమికంగా అర్థమవుతోంది" అని పే ర్కొంది. కొనుగోలు చేసిన ఆస్తిని కనీసం పిళ్లై చూడలేదని, విక్రయదారుడిని కలవలేదని కోర్టు గుర్తించింది. పిళ్లై తన పేరిట ఆస్తులు కొనుగోలు చేయలేదని చార్జిషీటులో ప్రాథమికంగా ఈడీ పేర్కొనడాన్ని బట్టి చూస్తే కవిత కోసం బినామీ లావాదేవీకి పాల్పడినట్లు స్పష్టమవుతోందని తెలిపింది. కవిత బినామీగా చెబుతున్న అరుణ్ పిళ్లైని ఈడీ మార్చిలో అరెస్టు చేసింది. ఆయన బెయిల్ పిటిషనను విచారించిన సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ బెయిల్‌ను నిరాకరిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు. తీర్పులో కీలక విషయాలను ప్రస్తావించారు. ఇండోస్పిరిట్స్ సంస్థలో పిళ్లై కేవలం రూ.3.4 కోట్లు పెట్టుబడి పెట్టారని, ఆ మొత్తంలో కవిత ఆదేశాలనుసారం రూ. కోటి వి. శ్రీనివాస్ అనే వ్యక్తి ఇచ్చారని కోర్టు గుర్తించింది. ఇండోస్పిరిట్స్‌కు వచ్చిన రూ.192 కోట్ల మేర లాభాల్లో రూ.32.86 కోట్లు పిళ్లైకి అందాయని, అందులో పిళ్లై ఖాతాలోకి నేరుగా రూ.25.5 కోట్లు బదిలీ అయ్యాయ ని, రూ.1.7 కోట్లు ఆంధ్రప్రభ పబ్లికేషన్స సంస్థకు బది లీ అయ్యాయని, మరో రూ.4.75 కోట్లు ఆంధ్రప్రభ ఎండీ ముత్తా గౌతమ్ ఖాతాలోకి బదిలీ అయ్యాయని

- మిగతా 2వ పేజీలో

## అవినాశ్‌రెడ్డి.. అరెస్టు, విడుదల!

### కడప ఎంపీని ఏ-8గా ప్రకటించిన సీబీఐ



**హైదరాబాద్, జూన 8 (వాయిస్ టుడే):** ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో కీలక మలుపు. ఈ కేసులో సహ నిందితుడిగా ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాశరెడ్డిని సీబీఐ అరెస్టు చేసి, వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసింది. అనంతరం ఆయన్ను నిందితుల జాబితాలో చేర్చి.. ఏ-8గా పేర్కొంది. కానీ 3వ తేదీన జరిగిన ఈ అరెస్టు విషయాన్ని ప్రకటించకుండా గోప్యంగా వ్యవహరించింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఏం జరిగిందంటే.. అవినాశ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ తెలంగాణ హైకోర్టు మే 31న ఇచ్చిన తీర్పులోని అంశాల ఆధారంగా సీబీఐ.. అరెస్టు, విడుదల ప్రక్రియను ముగించింది. "ఒకవేళ అవినాశరెడ్డిని అరెస్టు చేయాల్సి వస్తే.. రూ.5 లక్షల వ్యక్తిగత బాండ్, సీబీఐ సంతృప్తి మేరకు తగిన మొత్తానికి రెండు పూచీకత్తులు తీసుకుని విడుదల చేయాలి" అని హైకోర్టు తన తీర్పులో ఆదేశించింది. అలాగే జూన నెల మొత్తం ప్రతి శనివారం సీబీఐ ఎదుట ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు హాజరుకావాలని పేర్కొంది. తీర్పులోని 'అరెస్టు.. విడుదల' అనే సాంకేతిక అంశానికి అనుగుణంగా సీబీఐ ఆ ప్రక్రియను ముగించింది. ఈ నెల 3న (శనివారం) అవినాశరెడ్డి విచారణకు వచ్చినప్పుడు అరెస్టు చేసి, హైకోర్టు ఆదేశించిన మేరకు పూచీకత్తులు తీసుకుని విడుదల చేసింది. అలాగే అవినాశ్‌రెడ్డిని 8వ నిందితుడిగా (ఏ-8) చేరుస్తూ సీబీఐ తీసుకున్న నిర్ణయమూ గురువారం వెలుగులోకి వచ్చింది. అవినాశ్ తండ్రి భాస్కర్‌రెడ్డి బెయిల్ కోసం పెట్టుకున్న దరఖాస్తును వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన అఫిడవిట్‌లో సీబీఐ తొలిసారి ఈ విషయాన్ని వెల్లడించడం గమనార్హం.

**చివరికి ఇలా..:** వాస్తవానికి తన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి, సన్నిహితుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి అరెస్టు తర్వాత తనను అరెస్టు చేయడం ఖాయమన్న ఉద్దేశంతో అవినాశ్ సీబీఐ ముందుకు విచారణకు రాకుండా తప్పించుకు

- మిగతా 2వ పేజీలో

## కేటీఆర్‌కు అహంకారమెక్కువ: మల్లు రవి



**హైదరాబాద్, జూన్ 8, (వాయిస్ టుడే):** కాంగ్రెస్ నాయకులు సన్నాసులు, దద్దమ్మలు అంటూ మంత్రి కేటీఆర్ మాట్లాడిన తీరు సరికాదని, ఆ విధానం ఆయన అహంకారానికి పరాకాష్ట అని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. దుర్బుద్ధితో నోటికొచ్చినట్లు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన రాజకీయ అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. కేటీఆర్ ఎన్ని పిచ్చి ప్రేలాపనలు చేసినా రానున్న ఎన్నికల్లో కాంగ్రెసకు ప్రజలు పట్టం కట్టడం ఖాయమన్నారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు

- మిగతా 2వ పేజీలో

## తొలకరి తొంగిచూసె.. కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

### ఈ నెల 18-20 మధ్య రాష్ట్రంలోకి..!



**హైదరాబాద్, జూన్ 8, (వాయిస్ టుడే):** ఎట్టకేలకు నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయి. వారం రోజుల ఆలస్యంగా గురువారం కేరళలోకి ప్రవేశించాయి. దీంతో అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో 48 గంటల్లో కేరళ అంతటా, తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో ప్రవేశించే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 1 నాటికే కేరళలోకి ప్రవేశించాల్సిన రుతుపవనాలు.. వాతావరణ మార్పులు, 'బిపర్జాయ్' తుఫాన కారణంగా లేటుగా

- మిగతా 2వ పేజీలో

## చెరువులో పడిన మంత్రి గంగుల

### ఆయన ఎక్కిన నాటు పడవ బోల్తా



**కరీంనగర్ రూరల్, జూన్ 8, (వాయిస్ టుడే):** చెరువుల పండగలో అపశ్రుతి చోటుచేసుకుంది. మంత్రి గంగులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. కరీంనగర్ రూరల్ మండలం ఆసిఫనగర్ ఊర చెరువు వద్ద గురువారం నిర్వహించిన చెరువుల పండగకు

- మిగతా 2వ పేజీలో